సీఎం జగనన్నకు అండగా నిలుద్దాం

- వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి
- కొమ్ముచిక్కాలలో గడప గడపకు మన ప్రభుత్వం


మహిళలకు బ్రోచర్లు అందజేస్తున్న గుడాల గోపి, నాయకులు

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచీ రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, మహిళల రక్షణ కోసం ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక చట్టాలు ఏర్పాటు చేశారని, అందుకే మహిళలంతా సీఎం జగనన్నకు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల గ్రామంలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి గోపి ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీకి అఖండ విజయాన్ని అందించాలన్నారు. గ్రామానికి విచ్చేసిన ఇన్‌చార్జి గోపికి మహిళలు, యువత ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల కన్వీనర్ పితాని చిన్నా, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీ వర్మ, గుంటూరి చంటిరాజు, కార్యదర్శి తానేటి సురేష్, వీరవల్లి దుర్గారావు, సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు రమేష్ వర్మ, గుంటూరి దుర్గాప్రసాదరాజు, కలిదిండి గణపతిరాజు, యరకరాజు పెద్దిరాజు, గొట్టుముక్కల రామకృష్ణంరాజు, కుచ్చర్లపాటి కొండరాజు, యరకరాజు రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నోరు అదుపులో పెట్టుకోవాలి


కొవ్వూరి వేణుమాధవ్‌రెడ్డి

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విమర్శలు చేసేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని విద్యా వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణు మాధవ్ రెడ్డి హితవు పలికారు. సోమవారం తూర్పుపాలెంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో కోట్లాది మంది సంక్షేమ దేవుడిగా సీఎం జగన్‌ను కొలుస్తున్నారన్నారు. అటువంటి ఆయనను విమర్శించే స్థాయి చంద్రబాబుకు లేదన్నారు. ఇష్ట వచ్చినట్లు వ్యక్తిగతంగా కించపరిచేలా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో, ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగుర వేయడం ఖాయమన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సీఎం జగన్‌నే రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న వడలి యువజన సంఘ సభ్యులు

పెనుగొండ: వడలి ఎస్సీ ఏరియాలో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు యువజన సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఉదయం తూర్పుపాలెంలో స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పలివెల శ్రీను, పార్టీ ఉపాధ్యక్షుడు పులిదిండి మోహనరావు, వడలి ఉపాధ్యక్షుడు ఊటాల విజయకుమార్, బూత్ లెవెల్ ఏజెంట్ ఏనుగుపల్లి శ్రీనివాసలు, వడ్డి అనిల్, వడ్డి శ్రీను, నక్కా వినోద్, గుమ్మడి ప్రమోద్, కిరణ్, బుడితి ప్రవీణ్, గోనమండ దుర్గాప్రసాద్, జానిపల్లి వీర, మాతా మహేష్, విప్పర్తి రమేష్, ఎ.సన్నీ, బద్దే వెంకటేశ్, వడ్డీ మహేష్, ఊటాల రత్నరాజు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ
పెనుగొండలో 90 రోజుల్లో లబ్ధిదారులకు అందిన ఇళ్ల పట్టాలను మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబి రెడ్డి, ఎస్సీసెల్ కన్వీనరు పలివెల శ్రీను, యువజన కన్వీనరు సుంకర రాంబాబు, తానేటి రాంబాబు, బోణం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పాస్టర్ అసోసియేషన్ వినతి
పెనుగొండ మండల పాస్టర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిసి సంఘ భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్లు అందజేత


రాజమండ్రిలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇళ్ల పెద్దిరాజుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మనోజ


విజయవాడ వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ యార్లగడ్డ అజయ్

పోడూరు: పండితవిల్లూరు గ్రామానికి చెందిన వృద్ధుడు ఇళ్ల పెద్దిరాజు ఇటీవల రాజమండ్రి బొల్లినేని ఆసుపత్రిలో గుండె శస్త్ర చికిత్స చేయించుకున్నారు. కొద్దిరోజులుగా ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీరు గొల్లమందుల మనోజ సోమవారం రాజమండ్రి వెళ్లి పెద్దిరాజుకు రూ.3,000 వృద్ధాప్య పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇళ్ల లక్ష్మీచంద్రిక, సొసైటీ చైర్మన్ గెద్దాడ ఏకలవ్య, ఎంపీటీసీ ఇందుకూరి సూర్యాకాంతం, ఎంపీడీఓ డి.సుహాసిని, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రమేష్ వలంటీరును అభినందించారు.

విజయవాడ వెళ్లి..
యలమంచిలి: మేడపాడు గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యనారాయణ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు వలంటీర్ యార్లగడ్డ అజయ్ సోమవారం విజయవాడ వెళ్లి పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా అజయ్‌కు సత్యనారాయణ, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్ పశు బీమాతో ధీమా

నరసాపురం రూరల్: వివిధ రకాల వ్యాధులు సోకి, ప్రమాదవశాత్తూ పశువులు, జీవాలు మరణిస్తే రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం వైఎస్సార్ పశుబీమా పథకాన్ని రూపొందించినట్లు నరసాపురం పశు వైద్యుడు ఇంజేటి సురేంద్ర తెలిపారు. లబ్ధిదారుల వాటా కింద బియ్యం కార్డు కలిగిన రైతులు ప్రీమియం వాటాలో 20 శాతం, ఆర్థికంగా ఉన్న రైతులు 50 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. పశువులకు మూడేళ్ల బీమా పథకం వర్తిస్తుందన్నారు. కాలయాపన చేయకుండా పశువు మరణించిన 21 రోజులలోపే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి పరిహారం జమ అయ్యేలా నిబంధనలు సడలించారన్నారు. ఏదైనా సాంకేతిక కారణాలతో పరిహారం జమ కాకపోతే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. దేశవాళీ, సంకరజాతి, ఆడ, మగ పశువులకు రూ.30వేల వరకూ, దేశవాళికి చెందిన, పశువులకు రూ.15వేల వరకూ గొర్రెలు, మేకలకు రూ.6వేల వరకూ ప్రభుత్వ సబ్సిడీతో బీమా సౌకర్యం కలుగజేస్తుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిర్దీత బీమా మొత్తం కన్నా ఎక్కువ మొత్తానికి బీమా చేయించుకోదలిస్తే ఆ మొత్తానికి పూర్తి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆవులు, గేదెలలో గరిష్ఠంగా రూ.1.2లక్షల వరకూ, మేకలు, గొర్రెలకు గరిష్ఠంగా రూ.15వేల వరకూ బీమా చేయించుకునే సదుపాయం ఉందని, ప్రీమియం చెల్లించే రైతులు సమీపంలోని గ్రామ పశు సంవర్ధక శాఖ సిబ్బందిని సంప్రదించాలని డాక్టర్ సురేంద్ర కోరారు.

ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు


పాలకొల్లు సెంట్రల్: జీవీఎస్‌వీఆర్‌ఎం స్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: తెలుగింటి లోగిళ్లలో జరిగే సంక్రాంతి పండుగ సంస్కృతీ సాంప్రదాయాల విశిష్టత నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీప్రసాద్ అన్నారు. సోమవారం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో హరిదాసు, గంగిరెద్దులు, పిట్టలదొర వంటి వేషధారణలు వేయించారు. అలాగే బోగి మంటలు, గొబ్బెమ్మలు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆటలు, పాటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎన్‌వీవీ శ్రీనివాస్ విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ, శశికళ, భవానీ దుర్గ, త్రిమూర్తులు, పేరెంట్స్ కమిటీ కరణం వెంకటలక్ష్మి, సాయమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిన్నూరుపాలెం యూపీ స్కూల్‌లో..
పోడూరు: జిన్నూరుపాలెం యూపీ పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంబరాల్లో భాగంగా భోగిమంటలు, గొబ్బిళ్లాటలు, బొమ్మలకొలువు, ముగ్గుల పోటీలు, సంప్రదాయ దుస్తులతో బాలబాలికలు అలరించారు. వేడుకల్లో ఎంపీటీసీ కడలి పద్మావతి, పీఎంసీ చైర్మన్ కె.నరసింహారావు, హెచ్ఎం ఆర్.గోవిందు, ఉపాధ్యాయులు కె.జైసింగ్, సీహెచ్ శ్రీనివాస్, అన్నపూర్ణ, రజితమేరీ, సత్యప్రసాద్, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏనుగువానిలంక హైస్కూల్లో..
యలమంచిలి: ఏనుగువానిలంక హైస్కూల్లో సోమవారం విద్యార్థులు సంక్రాంతి సందడి చేశారు. సంక్రాంతి సెలవులు మంగళవారం నుంచి ప్రారంభకానుండటంతో స్కూల్లో ముందస్తు సంక్రాంతి పండుగ చేశారు. ఈ సందర్భంగా భోగి మంట వేసి విద్యార్థులు దాని చుట్టు తిరుగుతూ సంక్రాంతి పాటలు పాడారు. ముందుగా ముగ్గులు, సాంస్కృతిక, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు జానపద వేషధారణలతో అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంటి వెంకట అవధాని ఆధ్వర్యాన ఉపాధ్యాయులు కూడా సంక్రాంతి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.


పోడూరు: జిన్నూరుపాలెం యూపీ స్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో అలరించిన చిన్నారులు


యలమంచిలి: ఏనుగువానిలంక హైస్కూల్ ఆవరణలో భోగి మంట చుట్టూ చేరిన విద్యార్థులు

ఆటో డ్రైవర్ల నిరసన


నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

మొగల్తూరు: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి తమ పొట్ట కొట్టవద్దంటూ ఆటో డ్రైవర్లు సోమవారం ధర్నా చేశారు. మొగల్తూరు మండలానికి చెందిన ఆటో డ్రైవర్లు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించి పాత కాలువ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమంటూ రాజకీయ పార్టీలు ప్రకటన చేయడం వల్ల జిల్లాలోని వేలాది మంది ఆటో డ్రైవర్లు, వర్కర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోల్లో ఎక్కువ మంది మహిళలే ప్రయాణం చేస్తుంటారని, ప్రభుత్వాలు మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రవేశపెట్టడం ద్వారా ఆటోడ్రైవర్ల కుటుంబాల పరిస్థితి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి రాజకీయ నాయకులు తమ పొట్టకొట్టే పరిస్థితి తీసుకురావద్దని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు కడలి సత్యనారాయణ, చుండూరి రమేష్, వీరవల్లి ఆంజనేయస్వామి, కవురు సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీహరి, మురాల వెంకట్రావు, పాలా శివన్నారాయణ, బత్తుల భీముడు, గుత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు


సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నరసాపురం రూరల్: నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. సోమవారం మండలంలోని యర్రంశెట్టివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ ప్రారంభించి మాట్లాడారు. సంబరాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. ముగ్గుల పోటీలు, కోలాటం, భోగి మంటలు, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోలపర్తి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి వైవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

పసలదీవిలో ధనుర్మాస ఉత్సవాలు


స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నరసాపురంలోని శ్రీ ఆదికేశవ ఎంబర్‌మానార్ కోవెలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు జరిగే ప్రవచనాలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరవుతున్నారు. నిత్యం తిరుప్పావై తదితర అంశాలను భక్తులకు వివరిస్తున్నారు. ఆలయ స్థానాచార్యులు శ్రీ వెంకటాచార్యులు సకల వేదాల సారం తిరుప్పావై అని, గోదాదేవి అందించిన తిరుప్పావై పాశురాలతో సర్వ వేదముల సారం ఇమిడి ఉందన్నారు. ధనుర్మాసం సందర్భంగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా గత రెండు రోజులుగా ఆండాళ్ల ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం, సాయంత్రం వేళల్లో ఆలయ మాడవీధుల్లో స్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సర్కారు బడిలో సంక్రాంతి వేడుక


ఎస్.ఇల్లిందలపర్రు యూపీ స్కూల్‌లో విద్యార్థినితో సోది చెప్పించుకుంటున్న ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి

పెనుమంట్ర: ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది పేద విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విద్యపై ఆసక్తి పెరగటానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులే కారణమని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఎస్.ఇల్లిందలపర్రు యూపీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ హాజరై మాట్లాడారు. నాడు నేడు పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భోగిమంటలు, గొబ్బిళ్లు, గంగిరెద్దుల ఆటలు, విద్యార్థుల విచిత్ర వేషధారణలతో ఆటపాటలు, విందు వినోదాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనుం సూర్యనారాయణ, ఉప సర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కొవ్వూరి భాస్కరరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ టి.చినబాబు, మండల విద్యాశాఖ అధికారులు 1, 2 వై.లక్ష్మీనారాయణ, యు.నాగేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం ఎన్.రామ్మోహన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇళ్ల పట్టాల పంపిణీ


వెలగలేరులో ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: నవరత్నాలలో భాగంగా అర్హులందరికీ ఇళ్ల స్థల పట్టాలు అందజేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. వెలగలేరు గ్రామంలో అర్హత గల ఇద్దరు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను సోమవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొవ్వూరి మధువాణి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కొవ్వూరి వేణుమాధవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి సురేష్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చెల్లూరి ఆదిమూర్తి పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించండి

మొగల్తూరు: తుపాను, దాళ్వా సాగు పనులు ఆలస్యమైన కారణంగా రైతులు తమ సూచనలను పాటించి అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ కోరారు. బుధవారం మొగల్తూరులో పర్యటించిన ఆయన వరినాట్లు వేస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. నాట్లు వేసే ముందు నేలను సమానంగా చదును చేయాలన్నారు. ఒక చదరపు మీటర్‌కు 44 కుదుళ్ళు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, 2 లేదా 3 సెంటిమీటర్ల లోతులో నాట్లు వేయాలన్నారు. నాటు వేయడం పూర్తికాగానే ఎకరాకు 24 కేజీల పోటాష్, 24 కేజీల నత్రజని వేయాలని, జింక్ తెగులు రాకుండా 20 కేజీల జింక్ సల్ఫేటన్ వినియోగించాలని సూచించారు. రైతులకు అవసరమయ్యే సలహాలు, సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పుస్తకాల పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని ఎస్‌కేపీ అండ్ టీవీఆర్, సుభాష్ చంద్రబోస్ మునిసిపల్ ఉన్నత పాఠశాలల్లో దాత వెలగ సౌమ్య సౌజన్యంతో సుమారు 100 మంది పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేసినట్లు హృదయ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి రావూరి సుధ తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాళం బాబీ, వేరుకొండ దుర్గాప్రసాద్, మండెల ఫణి, చేగొండి బాబీ, పాదల అనిల్ వెంకట్, కొట్టు రఘు, రేపాక మహేష్, దిరిసాల హరిగోపాల్, పోకల అనంత్, రావూరి కార్తీక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పెనుమంట్ర: మండలంలోని మల్లిపూడి గ్రామ శివారులో పేకాటాడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు ప్రొబిషన్ డీఎస్పీ, పెనుమంట్ర ఇన్‌చార్జ్ ఎస్సై కె.అరవింద్ సోమవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,600లు నగదు, 4 మోటారు సైకిళ్లు, 9 స్మార్ట్ ఫోన్‌లు, ఒక కీపేడ్ ఫోన్ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కోడిపందేలు, పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేయాలి

భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక 39వ వార్డులో వార్డు ఇన్‌చార్జి కొల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత డిస్‌ప్లేను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో కోడే యుగంధర్, గంటా సుందర్ కుమార్, రేవూరి గోగురాజు, మానేపల్లి నాగన్న బాబు, పాలివేలి మంగ, చెల్లబోయిన సూర్యప్రకాష్, కందికట్ల ఎడ్వర్డ్, కరీముల్లా బాషా, పిల్లి మునలయ్య, గుంటి ప్రభు, పాలపర్తి జోనా, కానబోయిన వెంకటరమణ, వేంద్ర విజయ దుర్గ, కనుమూరి విజయదుర్గ, ముత్యాల బుజ్జి, వేంద్ర జయరాం, నందమూరి ఆంజనేయులు, అల్లూరి రాజేష్, ఇంటి సత్యనారాయణ, తుళ్లూరు చంటి, పైపూరి సూరిబాబు, మెట్ట మురళి, ఉద్దరాజు రామకృష్ణ వర్మ, కై లా పాండురంగారావు, బొత్స ధర్మ, స్వరపల్లి శ్రీను సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కాళ్లకూరు వెంకన్నకు పుష్పోత్సవం

కాళ్ల: కాళ్ళకూరులో వేంచేసి ఉన్న స్వయంభు వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ ,అమ్మవార్లకు లక్ష కుంకుమ పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా వేద పండితులు, అర్చక స్వాములు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 400 కేజీల 16 రకాల సుగంధ పరిమళ పుష్పాలతో స్వామివారికి పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి హాజరైన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

నేడు రామన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

మొగల్తూరు: మండలంలోని రామన్నపాలెం 2 సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.బాబ్జిరాజు సోమవారం తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు ముగ్గురు స్పెషలిస్టు వైద్యులు పాల్గొంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం రూరల్: నరసాపురం, పాలకొల్లు, మొగల్తూరు, పోడూరు, యలమంచిలి మండలాలతో పాటు నరసాపురం పట్టణంలోనూ బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చెకుముకి సైన్స్ టెస్ట్‌కు విద్యార్థుల ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు భారతీ విద్యా భవన్స్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి.భవాని తెలిపారు. సోమవారం విద్యార్థులకు వెయ్యి రూపాయలు నగదు బహుమతి అందజేశారు. హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన భీమవరంలో విష్ణు పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తేజస్వి (10వ తరగతి), తన్మయ (9వ తరగతి), రిషిత (8వ తరగతి)కు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


ఎ.వేమవరంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు పుష్పరాజ్

పెనుగొండ: ఆచంట వేమవరం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం క్యాలెండర్‌ను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ ఆవిష్కరించారు. సోమవారం మందిరంలో ఆవిష్కరించి ప్రతి ఒక్కరూ క్షమా గుణం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్ పి.శేఖర్‌బాబు, విశ్వనాథుల నరసన్న, నరసింహమూర్తి, జ్యోత్స్న, కుమారి అమల, లక్ష్మి, సోనీస్వాస్, జోసెఫ్, సంఘ విశ్వాసులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.